# సంఘము పట్ల భక్తికలిగి ఉండడం

# (3:1-13)

కొన్ని సంవత్సరాల క్రిందట, టెక్సాస్‌లో నివసిస్తున్నప్పుడు, గాల్ఫ్ ఆటకు తనను తాను అప్పగించుకున్న సుప్రసిద్ధ ఆటగాడిని కలుసుకునే అవకాశం ఏర్పడింది. అనుదినం పద్దెనిమిది గంటలు అతడు ఆడుతూ ఉంటాడు. ప్రతిదినము అనేక గంటలు ప్రాక్టిస్‌లోనే గడుపుతూ ఉంటాడు. తన ఆటలో ప్రత్యేకమైన విషయాలకు జాగ్రత్తగా ప్లాన్ చేసి ప్రాక్టిస్ చేస్తూ ఉంటాడు. ఒక రోజు అతడు తన స్టాన్సులో పని చేస్తున్నాడు. మరో రోజు రెండు వందల ప్రాక్టిస్ షాట్స్ కడతాడు. అతడు గాల్ఫ్ ఆటకు తనను తాను అర్పించు కున్నాడు.

టామ్ కైట్‌గా నేను కలుసుకున్న ఆ వ్యక్తిని అనేకమంది ఎరుగుదురు – ఆ ఆటగాడిగా అతడు టూర్ చేస్తూ ఉంటాడు. ఇరవై ఏండ్లకు పైగా గాల్ఫ్ పోటీల్లో అతడు పాల్గొన్నాడు. 80 లక్షల డాలర్లకు పైగా ఆ ఆటలో అతడు ఆర్జించాడు. అతని విజయంలో ఎక్కువ భాగం ఆ ఆటకు అతడు చేసిన సమర్పణకు అరోపించవచ్చు.

వారు నిజంగా దేనికి ఎక్కువ విలువ కడతారో, జనులు దానికే తమ్మును తాము సమర్పించుకుంటారు. అది కుటుంబమే కావచ్చు, పనియే కావచ్చు, ఉల్లాస కార్యమే కావచ్చు లేక వృత్తియే కావచ్చు. కొందరు కొన్ని కారణాలకు, పుర సంబంధమైన నిర్వహణలకు లేక రాజకీయ పార్టీలకు తమను తాము అప్పగించుకుంటారు. అది ఏదైనా సరే, అది మనకు ఎంత ముఖ్యంగా ఉందో దానిపట్ల మనం కనుపరచే భక్తియే ప్రదర్శిస్తుంది.

ఇదే సూత్రం స్థానిక సంఘాలపట్ల క్రైస్తవులు కనుపరచే వారి సంబంధాల విషయంలో కూడా నిజమైయుంటుంది. స్థానిక సంఘం విషయంలో మన భక్తి, సంఘం పట్ల మన వ్యక్తిగతమైన విలువ ఎట్టిదో అంచనా వేయబడుతుంది.

స్థానిక సంఘం ఎంత ప్రాముఖ్యమయ్యింది? మత శాఖల మధ్య అనేక పరిశోధనలు చేసిన జార్జి బర్నా, "దేవునితో వ్యక్తిగతంగా సన్నిహితమైన సంబంధం మనుష్యులకు నచ్చినంతగా స్థానిక సంఘంలో భాగమైయుండడం జనులకు నచ్చదు" అని తేల్చాడు.[1] అంటే, తమ జీవితాల్లో దేవుడు కావాలని మొగ్గు చూపుతారు, కాని వారి స్థానిక సంఘాలలో యాక్టివ్‌గా (చురుకుగా) ఉండగోరరు. వయస్సు వచ్చినవారిలో దాదాపు సగం మందికి స్థానిక సంఘంలో అంతర్గత భాగమైయుండాలనే వాంఛ ఉండనట్టు బర్నా పరిశోధన బయలుపరచింది.

ఈ దశాబ్దంలోని ప్రజలకు సంఘముపట్ల భక్తి తగ్గిపోతుంది. సంఘాలకు తమ్మును

తాము తక్కువగా అప్పగించుకుంటారు, వారి సమయంలో తక్కువ, వారి డబ్బులో తక్కువ యిస్తారు. దేవుడు తమ జీవితంలో ఎక్కువ ప్రాధాన్యత కలిగియున్నట్టు చెప్పుకునే (అప్పర్ మిడిల్ క్లాస్) ఎక్కువ మధ్య తరగతి అమెరికావారిని, గేలప్ సంస్థ ఇటీవల పరిశోధించింది. తాము కట్టుబడియున్న సంఘాలకు వారు 1.5 శాతం మాత్రమే యిస్తున్నట్టు లెక్కలు తేల్చబడ్డాయి. అదే జనులు తమ రాబడిలో 12 శాతం విశ్రాంతి విహారాలకు ఖర్చు చేస్తూ ఉండేవారట.[2]

ఈ లెక్కలు ముందుగా ప్రస్తావించబడిన ప్రాథమిక సూత్రాన్ని వివరిస్తుంది. సమయము, బలము మరియు ద్రవ్యము సంఘంకొరకు మనం సమర్పించే దానిలో సంఘానికి మనం కట్టే విలువను వెలిబుచ్చుతోంది.

మన లేఖన భాగం అధునాతనమైనది ఎందుకో యిది వివరిస్తుంది. సంఘాన్ని మనం ఎలా చూస్తున్నామో అనేదాన్ని తిరిగి ఆలోచించేలా, 3వ అధ్యాయంలో, పౌలు బయల్పరిచాడు. ప్రభువు సంఘము పట్ల మనకున్న భక్తిని గూర్చి ఆలోచించేలా అతని మాటలు చేస్తాయి.

## దాని స్వభావాన్ని గ్రహించడంవలన సంఘం పట్ల మనకున్న భక్తిని పెంచుకుంటాం

3:1లో పౌలు ప్రార్థనను ప్రారంభించాడు, తరువాత ప్రక్కకు నడిపింపబడ్డాడు. మరల 14వ వచనంవరకు ప్రార్థన ఆరంభం కాలేదు. ఏదియెలాగున్నా, 1-14 వచనాల మధ్యనున్న మాటలు సంఘమేమైయుందో తేటగా మనకు చూపుతాయి. సంఘం యొక్క స్వభావాన్ని గూర్చి పౌలు మొదటిగా ఎఫెసీయులకు జ్ఞాపకం చేస్తాడు:

> మీకొరకు నాకనుగ్రహింపబడిన దేవుని కృపవిషయమైన యేర్పాటును గూర్చి మీరు వినియున్నారు. ఎట్లనగా క్రీస్తు మర్మము దేవదర్శనమువలన నాకు తెలియపరచ బడినదను సంగతినిగూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసితిని. మీరు దానిని చదివినయెడల దానినిబట్టి ఆ క్రీస్తు మర్మమునుగూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించు కొనగలరు. ఈ మర్మమిప్పుడు **ఆత్మ**మూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడియున్నట్టుగా పూర్వకాలములయందు మనుష్యులకు తెలియపరచబడలేదు. ఈ మర్మమేదనగా – అన్యజనులు, సువార్తవలన క్రీస్తుయేసు నందు, యూదులతో పాటు సమానవారసులును, ఒక శరీరమందలి సాటి అవయవ ములును, వాగ్దానములో పాలివారలునై యున్నారనునదియే (3:2-6).

సంఘము "మర్మమైనదై"యున్నట్టు పౌలు వర్ణించాడు. మర్మము అనేదాన్ని గూర్చి మనం ఆలోచన చేసేటప్పుడు, ఎలాటి వాటిని గూర్చి ఆలోచిస్తామో! రహస్యంగా ఉన్న, తెలియబడని, పరిష్కారం కాని సంగతులతో మర్మమనేదాన్ని మనం ముడివేస్తాం.

"మర్మము" అని పౌలు వినియోగించిన భాషకు వేరే అర్థమున్నట్టుంది (గ్రీకు: *musterion*). నరులు తాము సొంతగా కనుగొనలేని, దేవుడు బయలుపరచితేనే తెలియబడేది అనేదాన్ని యిది సూచిస్తుంది. అలాటి సత్యాలను దేవుడు బయలుపరచక

పోయినట్టయితే, ఏ నరుడును ఎన్నడును ఎరుగలేని స్థితిలోనే నరజాతి నిలిచియుంటుంది.

తోక చుక్క యొక్క ముక్కలు బృహస్పతి అనే గ్రహంలోనికి చొచ్చుకొని పోవడాన్ని గూర్చి శక్తివంతమైన దూరదర్శినుల ద్వారా లోకవ్యాప్తంగా ఉన్న ఖగోళ శాస్త్రవేత్తలు యిటీవలే తొంగి చూడగలిగారు. విజ్ఞాన శాస్త్ర పరికరాలవలన చూడగలగడానికి నరులకు గత తరాల్లో సాధ్యంకానిది యిప్పుడు సాధ్యమౌతుంది. ఇటీవల జరిగిన విజ్ఞాన శాస్త్ర పురోగమనంవలన దూరం ఉన్న గ్రహాలను గూర్చి గతంలో ఎరుగని సంగతులను శాస్త్రవేత్తలు ఎరుగగలుగుతున్నారు.

ఎన్నటికైనా మన సొంత కృషివలన మన సామర్థ్యాన్నిబట్టి కనుగొనలేని జ్ఞానం – మాట్లాడుతున్న పౌలు మనస్సులో ఉంది. మానవ జాతిలోని మహా గొప్ప మేధావులను చరిత్రలోనుండి – అరిస్టోటల్, ప్లాటో, డ విన్సి, అయిన్‌స్టీన్, యింకను యితరులను – మనం తీసికోవచ్చు. అయినా క్రీస్తు యొక్క మర్మాన్ని వివరించడం లేక దాన్ని వారు కనుగొనడం జరుగదు. దేవుడు దానిని బయలుపరచినప్పుడే, ఈ మర్మం మనుష్యులకు గ్రాహ్యమౌతుంది.

ఈ మర్మమేది? అన్ని విషయములలోను, అది సంఘానికి సంబంధించినది, అందులో ప్రత్యేకించి, “యింతకు ముందెన్నడు భావించని” సంఘ స్వభావమును గూర్చిన మూడు వివరాలను పౌలు ప్రస్తావిస్తున్నాడు:

1. సంఘంలో, “అన్యజనులు యూదులతో పాటు సమాన వారసులు.” ఒక గుంపు లేక ఒక రకమైన ప్రజలకొరకు దేవుడు సంఘాన్ని భద్రంచేసియుంచలేదు. దానిలో అందరు పాలుపొందాలని ఆయన ఆహ్వానిస్తున్నాడు.

2. సంఘంలోని ప్రజలు “ఒక శరీరంలోని సాటి అవయవములు” క్రీస్తుతో మనం జతచేయబడింది సంఘంలోనే. అంతేకాదు, జనులను వేరు చేసే మధ్య గోడలను పడగొట్టింది కూడా అక్కడనే.

3. జనములు, “క్రీస్తుయేసునందు వాగ్దానములలో పాలివారు” అయ్యేది సంఘములోనే. సంఘములో తీవ్రమైనదేదో ఒకటి జరుగుతుంది. ప్రజలందరు దేవుని వాగ్దానాలలో సమానంగా భూస్వాములౌతారు. సంఘములో పెద్ద, మధ్య, తక్కువ తరగతులు ఉండనేరవు. క్రీస్తులో ఉన్న ఎవడును ఏ ఒక్క వాగ్దానమును పోగొట్టుకొనడు. మొదటి తరగతి, రెండవ తరగతి పౌరులు సంఘంలో ఉండరు.

మనం ఎరిగిన లోకానికి యిట్టిది ఎంత దూరమైయుందో! ప్రతి దేశంలో, ప్రతి జనాంగంలో, ప్రతి రాష్ట్రంలో, ప్రతి పట్టణంలో తరగతుల వ్యత్యాసం ఉంది; ప్రత్యేకాను కూలతలు గలవారు, ప్రత్యేకానుకూలతలు లేనివారు, కోరబడినవారు, కోరబడనివారు, ప్రజాభిమానులు, ప్రజాభిమానం లేనివారు అనే తారతమ్యాలుంటాయి.

“ఆలాటిది సంఘంలో ఏదీ ఉండదని” పౌలు అన్నాడు. దేవుడు నూతన మానవత్వాన్ని సృజించాడు. అందరును ప్రత్యేకానుకూలతలు గలవారే. అందరు దేవునికి చెందినవారై యున్నారు. అందరికీ చోటుంది. అందరు దేవునికి ప్రత్యేకమైనవారు, అందరును ఆయనకు ప్రశస్థమైనవారే.

కేవలం దేవుడు మాత్రమే ఈలాటి ఒకదానిని సాధించగలవాడైయున్నాడు. ఒక్క

శరీరంలోనికి అన్ని రకాలైన ప్రజలను తేగలిగింది దేవుడొక్కడే. స్వార్థంతోను, ద్వేషం, పరపక్ష ద్వేషం వగైరాలతో చుట్టబడి ఎదిగినవారికి – ఒకరినొకరు ప్రేమించుకొని సేవించడాన్ని దేవుడు మాత్రమే ఉపదేశింపగలవాడైయున్నాడు. అదీ మర్మం. అదే సంఘమంటే.

ప్రభువు సంఘం యొక్క రమ్యమైన, అపురూపమైన స్వభావాన్ని గ్రహించడంవలన, మనం మన భక్తిని పెంపొందించుకుంటాం.

## దాని పనితీరును గమనించడంవలన సంఘం యెడల మన భక్తిని వృద్ధిచేసికొంటాం

3:7–11లో, సంఘము యొక్క మర్మాన్ని గూర్చి పౌలు ఏమి చెప్పాడో గమనించు:

> దేవుడు కార్యకారియగు తన శక్తినిబట్టి నాకు అనుగ్రహించిన కృపావరము చొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని. దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి, శోధింపశక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలమునుండి మరుగైయున్న ఆ మర్మమునుగూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను.

సంఘం యొక్క పని ఏమి? సువార్తను అందించడంలో దేవునితో మనం పాలివారమై ఉండడం అనేది దానితో పని కలిగియుందని పౌలు అంటాడు. సంబంధ బాంధవ్యాలకు సంబంధించి అతని మాటలు బహుగా సహాయపడతాయి.

సంఘం ఆరంభం కావడంతో, ప్రత్యేకమైన వర్తమానికులకు సువార్త యొక్క నేరైన బయల్పాటును దేవుడు అనుగ్రహించాడు. ఈ పనికొరకు పౌలును, మిగిలిన అపొస్తులులను, ప్రవక్తలను ఏర్పరచుకొన్నాడు. పౌలు తానే స్వయంగా, "దేవుడు కార్యాకారియగు తన శక్తినిబట్టి నాకు అనుగ్రహించిన కృపావరము చొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడ నైతిని" అని చెప్పుకున్నాడు (7 వ.). పౌలు యొక్క సందేశం తననుండి పుట్టినది కాదు. దేవుని వద్దనుండి అది అతనికి అనుగ్రహింపబడింది. సంఘ అభివృద్ధి యొక్క తొలి దినాల్లో, పౌలును దేవుడు ప్రత్యేకమైన వర్తమానికుడైయుండునట్లుగా ఏర్పరచుకున్నాడు.

దేవునినుండి ప్రత్యేకమైన బయల్పాటును పొందినవారు యితరులకు సువార్తను ప్రకటించారు. పౌలు నోటి మాటలతో యితరులకు సువార్తను ప్రకటించాడు. "శోధింప శక్యముకాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకు" (8 వ.) దేవుడు అతని వాడుకున్నాడు. అది దేవుని సంకల్పంగానే మిగిలియుంటుంది.

పరలోకములోని దూతలకు దేవుడు సువార్తను ప్రదర్శిస్తాడు. పరలోకములోని ప్రధానులకును "సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము యిప్పుడు తెలియబడ వలెనని" ఉద్దేశించాడు (10 వ.). సంఘమనేది సంపూర్ణంగా వేరైన మానవ జాతియై ఉన్నది. దానివంటిది అంతకు పూర్వం ఏదియు ఉండియుండలేదు. ఈ నూతన జాతి

ద్వారా – ప్రతి జీవిత విధానంలోనుండియు క్రీస్తునందు ఏకముగా సమకూర్చబడిన ఈ ప్రజలనుండి – దేవుని యొక్క నాటికను పరలోకమందలి దేవదూతల యెదుట ఆయన ప్రదర్శిస్తాడు.

సంఘం మనకు ఎంతగా పరిచయమయ్యిందంటే – దాని శక్తిని, సౌందర్యాన్ని మనం చూడలేకపోయినంతగా ఎరుకైయుంది. దేవుని నాటికను ఆయన కదలికను మనం పోగొట్టుకుంటున్నాం. ఆదివారాన మరో వ్యక్తిని బైబిలు స్టడీకి తీసికొని రావడంతో దేవదూతలు ఆనందిస్తారు. దీనినంతటిని మనం మామూలే అనుకుంటూ ఉంటాం. సంఘ జీవితంలో యిది మరొక భాగమని మనం తలంచుతాం. ఏదియెలాగున్నా, దేవుని మహిమపరచడంలో, సంఘం చేసేది ఏదియు సామాన్యమైనదో, మందమైనదో, కాంతిహీనమైనదో కాదు. వాస్తవంగా, తన సంఘం ద్వారా దేవుడు ఏమి చేస్తున్నాడో గమనించడానికి దేవదూతలకు చాలినంత దొరకదు అనేది ఎంతో రమణీయంగా ఉంటుంది.

దేవుని నాటికలో ఆయన మనలను కూడా ఒక భాగంగా చేసిన సంగతిని మనం అర్థం చేసుకున్నట్టయితే, చాలా తక్కువగా యివ్వడం విషయంలో గాని, ఆరాధనకు రాకుండ తప్పిపోవడం జరుగదు. సంఘంతో దేవుడు ఏమి చేస్తున్నాడన్న సంగతి మనం చూడగలిగియున్నట్టయితే, స్థానిక సంఘాన్ని కట్టడంలో సంతోషంగా మన సామర్థ్యాన్ని సమర్పిస్తాం.

## దాని కేంద్రత్వాన్ని గ్రహించడంవలన సంఘం పట్ల మన భక్తి పెంపారుతుంది

10, 11 వచనాలలో పౌలు ఏమి చెప్పాడో తిరిగి గుర్తించు: "దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడ వలెనని ఉద్దేశించి ..."

దేవునితో వ్యక్తిగతమైన సంబంధముపై ప్రజలు నేడు ఎక్కువ ఒత్తి పలుకుతున్నారు. దేవునితో మాత్రం సంబంధాలు కావాలని వారు వెదకుతూ ఉంటారు గాని, సంఘంతో వారికి ఎక్కువ ప్రమేయం లేకుండ ఉంటారు. దేవుని నిత్య సంకల్పంలో కేంద్ర భాగంగా సంఘమున్నట్టు పౌలు మనకు గుర్తు చేస్తున్నాడు. తన ఏర్పాటు యొక్క కేంద్ర స్థానంలో సంఘముంది. టేబుల్ మీదనున్న సైడ్ డిష్‌లుగా సంఘం ఉండదు; అది ప్రధానమైన భోజనంగా పని చేస్తుంది.

సంఘం యొక్క కేంద్ర స్థానాన్ని గూర్చి జాన్ స్కాట్ చర్చించాడు.[3] మొదట, సంఘము చరిత్రకు కేంద్రమైయున్నట్టు అతడు తెలిపాడు. చరిత్ర అనేది, వాస్తవంగా, "ఆయన కథ" – దేవుని కథ. దేవుని సంకల్పానికి కేంద్రంగా క్రీస్తు, విమోచింపబడిన, సమాధానపరచబడిన తన ప్రజలతో నిలిచియున్నాడు. ఈ ప్రజలతోనే దేవుడు ఈ ప్రకటనను చేశాడు: "ఒకప్పుడు ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి; ఒకప్పుడు

కనికరింపబడక యిప్పుడు కనికరింపబడినవారైతిరి" (1 పేతురు 2:10).

రెండు, సంఘము సువార్తకు కేంద్రమైయుంది. సంపూర్ణమైన సువార్త క్రీస్తును గూర్చియు, ఆయన సంఘం యొక్క మర్మమును గూర్చియు తెలుపునదైయుంది. సంపూర్ణ సువార్త క్రీస్తును, సంఘ మర్మమును చేర్చినదైయుందని ఎఫెసీయులకు పౌలు మాటలు మనకు గుర్తు చేస్తున్నాయి. సంఘము కొరకు "తన్ను తాను అప్పగించుకున్నంతగా" క్రీస్తు సంఘాన్ని ప్రేమించాడు (ఎఫెసీ. 5:25). మనం ఎన్నడూ అర్థం చేసుకోలేనంతగా క్రీస్తుకు సంఘం ప్రాముఖ్యమైయుంది. మనకు అది ఎక్కువ ప్రాముఖ్యంగా ఉండాలనేది ఆయన కోర్కెయై ఉంది.

మూడు, క్రైస్తవ జీవితానికి సంఘము కేంద్రమైయుంది. త్యాగపూరితమైన తన సేవను ప్రస్తావించుచుతూ పౌలు మన లేఖన భాగాన్ని ముగిస్తున్నాడు: "కాబట్టి మీ నిమిత్తమై నాకు వచ్చిన శ్రమలను చూచి మీరు అధైర్యపడవద్దని వేడుకొనుచున్నాను; ఇవి మీకు మహిమ కరములైయున్నవి" (3:13). క్రీస్తు ప్రభువు యొక్క పనికొరకును, సంఘానికి మహిమకలిగించడానికిని పౌలు ఎంతటి వెలనైనా చెల్లించడానికి యిష్టపడినవాడై యున్నాడు.

సంఘం పరిపూర్ణమయ్యింది కాదు. మీ స్థానిక సంఘం పరిపూర్ణమయ్యింది కాదు సరిగదా. మీదికూడా కాదు. ఏదియెలాగున్నా, దేవుని మనస్సులో సంఘం పట్లనున్న ప్రశస్తమైన విలువను అది ఏ మాత్రము తగ్గింపలేదు. దీన్ని గ్రహించాలని దేవుడు మనలను కోరుతున్నాడు. పౌలు మాటల ద్వారా ఆయన మనకు యిలా తెలుపుతున్నాడు: "నా సంఘాన్ని చిన్నచూపు చూడవద్దు. అది దేనికొరకు ఉందో చూడు – మహిమగల నా సంఘం. అది ఆ ప్రజలకును, నీ నిజమైన భక్తిని దేనికై చూపమని కోరానో దానికినీ ప్రాతినిధ్యమిస్తుంది."

## ముగింపు

ఒకనాడు, కథలు, క్రీడలు, చేయవలసిన ప్రయాణాలు ఉండవు. ఉద్యోగాలు, యిండ్లు, కార్లు కూడా ఉండవు. సమస్తం అంతరిస్తుంది. ఈ లోకమే అంతమౌతుంది – తక్కిన వాటన్నిటితోపాటు. (భౌతికంగా మిగలబోయేది ఏదీ ఉండదు).

నీవు నేను దేవుని యెదుట నిలువబోతాం, సంఘం పట్ల మనం ఎంత భక్తి కనుపరచామో ఆయన జ్ఞాపకం చేసుకుంటాడు. సంఘాన్ని మనం బలపరచడంలో మనం ఎంత భక్తి శ్రద్ధలు కనుపరచామో ఆయన జ్ఞాపకం చేసుకుంటాడు. సంఘాన్ని మనం అలక్ష్యం చేసినట్టయితే, దేవునియందు భక్తిలేని తనాన్ని మనం ఎలా వివరించబోతాం? "నా సంఘము నీకు ఎందుకు ప్రాముఖ్యం కాకపోయిందని" అడిగితే, మనం దేవునికి ఏమి జవాబు యివ్వబోతాం?

ఆ ప్రశ్నను నేను వినదలచుకోలేదు. మనలో ఎవరు వినను యిష్టపడరు. గనుక ఏ విషయంలో మార్పులు చేసికోవాలో వాటిని మార్చుకుందాం. మొదటి సంగతులను మొదటనే ఉంచుదాం. సంఘం పట్ల మనం భక్తి కలిగి ఉందాం.

సూచనలు

[1]George Barna, *The Barna Report: What Americans Believe: An Annual Survey of Values and Religious Views in the United States* (Ventura, Calif.: Regal Books, 1991), 167. [2]Charles Colson with Ellen Santilli Vaughn, *The Body: Being Light in the Darkness* (Dallas, Tex.: Word Publishing, 1992), 31. [3]John R. W. Stott, *The Message of Ephesians: God's New Society,* The Bible Speaks Today, gen. ed. John R. W. Stott (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1979), 126-30.

## భూత, వర్తమాన, భవిష్యత్ కాలం

గతపు ఉద్దేశం:

"జగత్తు పునాది వేయబడక మునుపే" మనలను ఏర్పరచుకొనెను" (ఎఫెసీ. 1:4).

ప్రస్తుతపు అభిప్రాయం:

"సంఘము ద్వారా తన నానావిధమైన జ్ఞానము యిప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి" (ఎఫెసీ. 3:10).

భవిష్యత్ ప్రదర్శనం:

"క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన తన కృపామహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము ..." (ఎఫెసీ. 2:6).

సేకరణ, రచయిత తెలియదు